ANNIVERSARY Celebration
www.tmedia.net.in

మెయిన్

# టీ-మీడియా


సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 52
పేజీలు : 4

సోమవారం 08 సెప్టెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు స్వర్ణం

**టి మీడియా, సెప్టెంబర్ 7,గ్వాంగ్జు:**

గ్వాంగ్జులో ఆదివారం జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల కాంపౌండ్ ఆర్చరీ జట్టు స్వర్ణం గెలుచుకుంది. ఫైనల్లో ఫ్రాన్స్‌ను ఓడించి, తొలి బంగారు పతకాన్ని గెలుచుకోవడం ద్వారా చరిత్ర సృష్టించింది. రిషబ్ యాదవ్, అమన్ సైని మరియు ప్రథమేష్ ఫుగే త్రయం ఉత్కంఠభరితమైన టైటిల్ పోరులో ఫ్రాన్స్‌ను 235-233 తేడాతో ఓడించింది. ఫైనల్‌కు ముందు భారతదేశం ఆస్ట్రేలియా, పవర్‌హౌస్ యుఎస్ఎ మరియు టర్కీపై అద్భుతమైన విజయాలను నమోదు చేసింది. అంతకుముందు జ్యోతి సురేఖ వెన్నం, రిషబ్ యాదవ్‌లతో కూడిన భారత మిశ్రమ జట్టు రజతాన్ని గెలుచుకుంది.



### డ్రగ్స్ ల్యాబొరేటరీ కార్మికుడిగా పోలీసు

- పక్కాగా ఆధారాలు వివరాలు సేకరణ
- నెల రోజుల పాటు ప్లాన్

4లో..

### అమెరికాపై 75% సుంకాలు వేయండి

- మోదీకి కేజ్రీవాల్ సవాల్
- ప్రతిస్పందన చర్యలు కోరిన ఆప్ కన్వీనర్

4లో..



### అంతర్గత కలహాలపై బీజేపీ ఫోకస్

- సీట్ల పంపకాల చర్చలు
- అమిత్‌షాతో రాష్ట్ర నాయకులు సుదీర్ఘ చర్చ

4లో..



# నల్లమలల్లో నరమేధం



## పర్యాటకం పేరుతో ప్రవేశించి అరాచకాలు


## మహిళలపై లైంగిక దాడులు

**టి మీడియా, సెప్టెంబర్ 7, శ్రీశైలం :**

నల్లమల అంటేనే అందరి మదిలో గుర్తొచ్చేది ప్రకృతి రమణీయ ప్రదేశం. దట్టమైన అటవీ ప్రాంతం. పెద్ద పులులు సంచరించే నేల, ఔషధ మొక్కలు ఎక్కువగా ఉండే అడవి అనే తెలుసు. దీనిలో ప్రకృతి ప్రసాదించిన జాలువారే జలపాతాలు, జంతువులు, పక్షులు వంటి ఉంటాయి. వందల సంవత్సరాల నాటి వృక్షాలను కూడా ఇక్కడ చూడవచ్చు. ఇలాంటి ప్రదేశాన్ని చూడటానికి రెండు కళ్లు సరిపోవు. అలాంటిది సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడి అందాలను చూడటానికి పర్యాటకులు ఎన్నో వ్యయప్రయాసలు ఓర్చుకుంటూ ఇక్కడికి వస్తూ ఉంటారు. ఆ అందాలను చూసి ఆస్వాదిస్తారు.కానీ ఇటీవల అక్కడ జరుగుతున్న హత్యలు చూస్తే ఆ ప్రాంతం హత్యలకు చిరునామాగా మారుతోంది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన కొంతమంది వ్యక్తులు పర్యాటకం పేరుతో నల్లమల అడవుల్లోకి ప్రవేశించి హత్యలకు పాల్పడుతున్నారు. నల్లమల అడవుల్లోకి ప్రవేశించి, పథకం ప్రకారం హత్యలు చేసి కాల్చి ఆధారాలు దొరక్కుండా చేస్తున్నారు. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడి చంపేస్తున్నారు. ఇలాంటి ఘటనలు నిత్యం రాష్ట్రవ్యాప్తంగా ఏదో మూల జరుగుతున్నా, ఇక్కడ జరిగే హత్యలు మాత్రం భయంకరంగా ఉంటున్నాయి.

**నల్లమల పరిసర ప్రాంతాల్లో సంఘటనలు**

2025, జులై 29న గుప్త నిధులు చూపలేదని కోడేరు మండల కేంద్రానికి



చెందిన ఓ వ్యక్తిని చంపి బల్మూర్? మండలం మైలారం శివారు ప్రాంతంలో పాతి పెట్టారు.ఇటీవల ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలేనికి చెందిన ఓ వ్యక్తి ముగ్గురు పిల్లలను తీసుకొచ్చి ఉప్పునుంతల మండలంలో పెట్రోల్? పోసి కాల్చి చంపాడు.జులైలో కల్వకోలుకు చెందిన ఓ వ్యక్తిని కుడికిళ్ల సమీపంలోని అడవిలో కిరాతకంగా హత్య చేసి కొల్లాపూర్? సమీపంలోని సింగోటం జలాశయంలో పడేశారు.హైదరాబాద్కు చెందిన ఓ మహిళను పెద్దకొత్తపల్లి మండలంలోని యూపట్ల, మారెడుమాన్?దిన్నె సమీపంలో చంపి దహనం చేశారు.2025, ఫిబ్రవరిలో జడ్చర్ల ప్రాంతానికి చెందిన ఓ మహిళను చంపి పర్వాబాద్? అటవీ ప్రాంతంలో కాల్చి చంపారు.2024 డిసెంబరులో తెల్కపల్లి మండలంలోని పెద్దపల్లికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగించిన ఓ వ్యక్తి మహిళను హత్య చేసి బల్మూర్ మండలంలోని మైలారం శివారులో పడేశారు .2024 సెప్టెంబరులో బల్మూర్? మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు అమ్రాబాద్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతితో వివాహేతర సంబంధం కారణంగా హత్య చేసి బల్మూర్? ఊర చెరువులో పడేశాడు.పని చేయని సీసీ కెమెరాలు, లాడ్జీలపై పర్యవేక్షణ శూన్యం : హైదరాబాద్?-శ్రీశైలం జాతీయ రహదారులు, పట్టణ ప్రాంతాల్లో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. అచ్చంపేట మండలంలోని హాజీపూర్? కూడలిలో అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నప్పటికీ సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ అనేది ప్రశ్నార్థకంగా మారింది. హాజీపూర్?, అచ్చంపేట, బ్రహ్మగిరి(దోమలపెంట), మన్ననూర్?, కృష్ణగిరి(ఈగలపెంట) ప్రాంతాల్లోని లాడ్జీల్లో నిబంధనలు పాటించడం లేదనే సమాచారం ఉంది.

**వ్యక్తుల కదలికలపై నిఘా**

గుర్తు తెలియని వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని నాగర్?కర్నూల్ జిల్లా అచ్చంపేట డీఎస్పీ పి.శ్రీనివాస్? తెలిపారు. హాజీపూర్? జాతీయ రహదారిపై సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి నిరంతరం పర్యవేక్షణ చేస్తామన్నారు.



## మరో బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ..

### తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు



**టి మీడియా, సెప్టెంబర్ 7, హైదరాబాద్:**

లేటెస్ట్ వెదర్ అప్ డేట్ వచ్చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావం క్రమంగా పెరుగుతుండడంతో.. రాబోయే మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం తుఫాన్ బలహీనంగా ఉన్నప్పటికీ.. సోమవారం నుంచి దాని ప్రభావం పెరుగుతుందని.. మంగళ, బుధవారాల్లో.. రాష్ట్రవ్యాప్తంగా భారీవర్షాలు, బలమైనగాలులు ఉండేఅవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్‌తో పాటు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సిద్ధిపేట, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల్లో గాలివానలు, ఉరుములు, మెరుపులు సంభవించే

మిగతా 4లో..

## ప్రభుత్వమే మారాలేమో

- రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్
- ట్రిపుల్ ఆర్ భూనిర్వాసితులకు ఎమ్మెల్యే మద్దతు

**టి మీడియా, సెప్టెంబర్ 7,యాదాద్రి భువనగిరి :**



రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్)లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర భాగం) రైతులు తొక్కని గడపలేదని, ఢిల్లీలో పెద్దలను కలిసినా వారికి న్యాయం జరగలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రీజినల్ రింగ్ రోడ్డు భూనిర్వాసితులతో రాజగోపాల్‌రెడ్డి ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దివీస్ యాజమాన్యం కోసం గత ప్రభుత్వం హయాంలో అలైన్ మెంట్ మార్చారని, ఇప్పుడు దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారాలంటే ఉత్తర భాగం మారాలని, ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమోనని ఆయన అన్నారు.

**ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధం**

తనకు అన్యాయం జరిగినా ఊరుకున్నానని, ప్రజలకు జరిగితే ఎంత దూరమైనా వెళ్తానని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. అవసరం అయితే ట్రిపుల్ ఆర్ రద్దైనా సరే భూనిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని భరోసాను ఇచ్చారు. ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ప్రజలే తన బలం, బలగమని, వారి కోసం ఎలాంటి పోరాటానికి అయినా, అవసరమైతే ఎంత

మిగతా 4లో..



## పార్టీ మారిన ఎమ్మెల్యేలతో

### సీఎం రేవంత్ కీలక సమావేశం..

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అత్యవసర భేటీ అయ్యారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసుల జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏం చేయాలనే అంశంపై సీఎం చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో భాగంగా బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నోటీసులు జారీ చేశారు. అయితే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలు

మిగతా 4లో..

# నాడు కత్తులతో, నేడు ప్రగతి వైపు

## ఫ్యాక్షనిజానికి వ్యతిరేకంగా గ్రామాలు

## విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువత

**టి మీడియా, సెప్టెంబర్ 7, పల్నాడు :**

వర్గ ఘర్షణలతో కత్తులు రువ్వుకుంటూ నరుక్కోవడం లాంటి సన్నివేశాలను అరవింద సమేత వీరరాఘవ, ఇంద్ర, సమరసింహారెడ్డి లాంటి తదితర చిత్రాల్లో ఫ్యాక్షన్ గొడవలు, దాని పరిణామాలు ఏ విధంగా ఉంటాయన్నది మనందరం చూసే ఉంటాం. కానీ నిజ జీవితంలోనూ వర్గ పోరుతో కత్తులు దూసి చంపుకునే సంస్కృతి లేకపోలేదు. కానీ కాలానికి తగ్గట్టు పరిస్థితులు పూర్తిగా మారుతూ వస్తున్నాయి. సరిగ్గా అలాంటి దృశ్యాలను పల్నాడు జిల్లాలో చూడవచ్చు.నాడు ఫ్యాక్షన్ హత్యలతో రక్తాన్ని ఏరులై పారించిన గ్రామాలు నేడు అభివృద్ధిబాట పట్టాయి. పల్నాడులోనే మొదటిసారి బాంబు పేలిన గ్రామంగా పోలీసు రికార్డుల్లో ఉన్న గురజాల మండలం పులిపాడు ప్రస్తుతం



అభివృద్ధిలో జిల్లాకే దారి చూపుతోంది. ఫ్యాక్షన్ ఆనవాళ్లు గురజాల మండలంలో పూర్తిగా కనుమరుగయ్యాయి. యువత కంప్యూటర్ కోర్సులు నేర్చుకుని విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

**పంటలు పండక ఇబ్బందులు**

ఫ్యాక్షన్ గొడవలు ఎక్కువగా జరుగుతుండటంతో పులిపాడు, దైద, తేలుకుట్ల, గొట్టిముక్కల గ్రామాలను కలుపుతూ వెళ్లే ప్రాంతాన్ని పోలీస్ పరిభాషలో పంజాబ్ బెల్ట్‌గా అప్పట్లో పిలిచేవారు. 1942 నుంచి 2009 వరకూ వర్గ ఘర్షణలతో ఈ గ్రామాల్లో 70 నుంచి 80 మంది వరకు హత్యకు గురయ్యారని పోలీసు రికార్డు వెల్లడిస్తోంది. గొడవలు పడటం కేసులు వాయిదాల కోసం పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేసుకున్నారు.

**విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువత**

పంటలు పండించుకోవడానికి సమయం దొరికేది కాదు. దీంతో 4 గ్రామాలు తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయాయి. ఇలా ఒకరి గొడవలో తలదూర్చి అనవసరంగా కోర్టుల చుట్టూ తిరగడం ఏంటని మిగతా వారిలో మార్పు వచ్చింది. పిల్లల్ని చదివించడం ప్రారంభించారు. కాలక్రమేణా వారు ఉన్నత విద్యావంతులై విదేశాల్లో స్థిరపడ్డారు. పులిపాడు గ్రామం నుంచి సుమారుగా 200 మంది అమెరికా, ఆస్ట్రేలియా, దుబాయ్, జర్మనీ వంటి దేశాలలో ఉద్యోగాలను చేస్తున్నారు.జిల్లాలో విదేశీమారకద్రవ్యం అధికంగా వచ్చే గ్రామంగా పులిపాడు స్థిరపడిపోయింది. గ్రామంలో 2, 3 అంతస్థుల డాబాలు వెలిశాయి. ఫ్యాక్షన్ గొడవలకు స్వస్తిపలకడంతోనే ఇదంతా సాధ్యమైందని గ్రామస్థులు చెబుతున్నారు.

### మా తరం నుంచే గొడవలకు స్వస్తి

ఊళ్లో పంటలు పండక పొలాలకు ధరలు పడిపోవడంతో ఆర్థికంగా చితికిపోయామని పులిపాడుకు చెందిన సైదయ్య అన్నారు. ఇలా అయితే బతకలేమని అందరూ ఆలోచనలో పడి పక్కవాడి గొడవకు వెళ్లడం మానేశారని తెలిపారు. చివరకు మా పిల్లలకు కూడా వాడు పగవాడు వాడితో ఒకప్పుడు మనం గొడవపడ్డాం లాంటి విషయాలు చెప్పడం మానేశామని ఆయన వెల్లడించారు. అందరం ఆత్మీయంగా కలవడంతో ఇప్పుడు సంపన్నులమయ్యామని సైదయ్య సంతోషం వ్యక్తం చేశారు.

# కవిత లిక్కర్ రాణి





- జిల్లాకు చెడ్డపేరు తెచ్చారు..
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**టి మీడియా, సెప్టెంబర్ 7,కామారెడ్డి:**
జిల్లా కేంద్రంలో ఐదుగురు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పర్యటించారు. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ కృతజ్ఞత బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. ఈ మేరకు ఇందిరాగాంధీ స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాలను సందర్శించారు. బీసీ డిక్లరేషన్ సభకు ఇందిరా గాంధీ స్టేడియం స్థలం సరిపోదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా డిగ్రీ కళాశాల మైదానం పరిశీలించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సభా స్థలాన్ని ఫైనల్ చేయనున్నట్లు స్పష్టం చేశారు.

**బీసీ రిజర్వేషన్లకు అండగా ఉన్నారు..**
ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. భారీ వర్షాలకు కామారెడ్డిలో చాలా నష్టం వాటిల్లిందని తెలిపారు. వరద పరిశీలనకు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ గురించి మాట్లాడినట్లు గుర్తు చేశారు. బీసీ డిక్లరేషన్ సభకు తానే బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. డిక్లరేషన్ ప్రకటించి ఏడాది పూర్తయిన రోజైన ఈనెల 15న సభ పెట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డిలోనే భారీ సభకు ప్లాన్ చేసినట్లు స్పష్టం చేశారు. అన్ని వర్గాల నాయకులు బీసీ రిజర్వేషన్లకు అండగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు.

**బండి సంజయ్‌కు సవాల్..**
బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టం కాకుండా.. బీజేపీ నాయకులు ఆపుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీజేపీ నాయకులు దేవుడి పేరిట ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళని విమర్శించారు. తామూ పూజలు చేస్తాం, గుళ్లకు వెళ్తాం.. కానీ దేవుళ్ల పేరిట ఓట్లు అడగమని ఎద్దేవా చేశారు. బీసీల రిజర్వేషన్ వచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బండి సంజయ్ నడవడి, నిర్ణయం బీసీ బిడ్డలాగా లేదని మండిపడ్డారు. తనని సెక్యూరిటీ కోసం తిరుగుతున్నానని అంటున్న బండి సంజయ్‌కు ఇద్దరం సెక్యూరిటీ వదిలేసి జనంలో తిరుగుదాం రా.. అంటూ సవాల్ విసిరారు. బీసీ బిడ్డగా రిజర్వేషన్లను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని నిలదీశారు.

**కవిత లిక్కర్ రాణి**
తాము ప్రకటించిన బీసీ బిల్లుకు(చట్టంగా చేయాలనుకుంటున్న) చట్టబద్ధత చేయించండని బీజేపీ కేంద్ర మంత్రులను మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బీజేపీ నాయకుల బాగోతం బయటపెట్టడానికే కామారెడ్డిలో భారీ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రంపై శంఖారావం పూరించడానికి.. 15న సమరానికి సిద్ధం కావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ఆరా తీసే స్థాయిలో సభ జరగాలని సూచించారు. మరోవైపు జిల్లా కోడలు మాజీ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ రాణిగా జిల్లాకు చెడ్డపేరు తెచ్చారని ఎద్దేవా చేశారు.

పదేళ్లుగా బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. సాక్షాత్తూ కవిత ఈ దోపిడీని బయట పెట్టారని గుర్తు చేశారు. వాటాల్లో తేడాలు రావడంతో కవిత పార్టీ నుంచి బయట పడ్డారని విమర్శించారు. కవిత తాము చేసిన దోపిడీని ఒప్పుకున్నారన్నారు. ఈ విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే సన్మానం చేసే వాళ్లమని పేర్కొన్నారు. కవిత విషయం కూడా కేసీఆర్ ఆడిస్తున్న నాటకం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం అంతా దొంగలే.. అని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ పిలిస్తే కవిత వెళ్లదా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉండదని రెండేళ్ల కిందట చెప్పానని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేసుకున్నారు.

## నిమజ్జనలను పరిశీలించిన అధికారులు

**టి మీడియా,సెప్టెంబర్ 7,మేడ్చల్:**




శనివారం రాత్రి గణేష్ నిమజ్జనం లో భాగంగా, కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , దుండిగల్ పోలీస్ స్టేషన్ సిఐ పి. సతీష్, నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను, భారీ కేట్లు క్రేన్లు, పార్కింగ్, ఇతర సౌకర్యాలను పరిశీలించినారు, దొమ్మర పోచంపల్లి లోని కుడికుంట చెరువును, బౌరంపేట లోని పెద్ద చెరువు, దుండిగల్ లోని పెద్ద చెరువు, గాగిలాపూర్ లోని కోతినారు చెరువు , శంభుపూర్ లోని సాకిన్ చెరువు వద్ద ఉన్న ఏర్పాట్లను పర్యవేక్షించినారు, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగింది, అదేవిధంగా రేపు గణేష్ నిమజ్జనం పాయింట్లు, ఒక్క బౌరంపేట పెద్ద చెరువు వద్ద మాత్రమే ఉంటుంది, మిగిలిన గణేష్ నిమజ్జనం పాయింట్లను, తీసివేయడం జరిగింది, కావున దుండిగల్ పురపాల సంఘం ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఇంకా నిమజ్జనం కాని వినాయక విగ్రహాలు ఉంటే బౌరంపేట పెద్ద చెరువుకు తీసుకువెళ్లరని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్, మేనేజర్ బి లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ బి ప్రభాకర్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్ డి ఆర్ ఎఫ్ హైడ్రా వారు, హెల్త్ డిపార్ట్మెంట్ వారు, బిల్ కలెక్టర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చుట్టూ వరద, మొరాయించిన ఆర్టీసీ బస్సులు

- ప్రాణభయంతో ప్రయాణికులు
- తాడు సాయంతో బయటకు తెచ్చిన పోలీసులు

**టి మీడియా, సెప్టెంబర్ 7,వరంగల్ :**
ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి వరంగల్ నగరం తడిసి ముద్దయ్యింది. క్లౌడ్ బరస్ట్? తరహాలో కుండపోతగా కురిసిన వాన నగరంలోని రహదారులను చెరువులుగా మార్చేసింది. వరంగల్ చౌరస్తా, పాత బీట్ బజార్, బట్టల బజార్‌తో పాటు పెరికవాడ రైల్వే గేట్ అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి కింద వరదనీటిలో రెండు ఆర్టీసీ బస్సులు చిక్కుకున్నాయి. దీంతో బస్సుల్లో ఉన్నవారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

**వరదనీటిలో చిక్కుకున్న బస్సు**
ఒక్కసారిగా వరదనీరు ముంచెత్తడం, బస్సులు అందులో నిలిచిపోయి ఎటూ వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ప్రయాణికులు ప్రాణభయంతో కేకలు వేశారు. దీనిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమివ్వడంతో, వారు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తాడు సాయంతో బస్సుల్లో ఉన్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అన్నారం, మహబూబాబాద్? ప్రాంతాల నుంచి వచ్చిన ఈ ఆర్టీసీ బస్సుల్లో సుమారు 100 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సులో చిక్కుకున్న



ప్రయాణికులను అతికష్టం మీద పోలీసులు బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటన జరిగిన అనంతరం పోలీసులు ఆ రూట్?ను మూసివేసి వాహనాలను మరో మార్గంలోకి మళ్లించారు. సమయానికి పోలీసులు వచ్చి కాపాడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన పోలీసులను ప్రజలు అభినందించారు.

**చెరువులను తలపించిన రోడ్లు**
అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలోకి వరదనీరు చేరి చెరువును తలపించింది. తమ పనులకోసం బయటకు వచ్చిన ప్రజలు ఇంటికి వెళ్లేందుకు నానా అవస్థలు పడ్డారు. భారీగా రోడ్డుపై నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. పెరికవాడతో పాటు శివనగర్ ప్రాంతాలలోని కాలనీల రహదారులపై వరద నీరు చేరడంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. గంటల వ్యవధిలోనే కుండపోత వర్షం పడి వరదనీరు రోడ్లపై చేరడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అండర్?పాస్?ల వద్ద వరదనీటిలో బస్సులు చిక్కుకున్న దృశ్యాలను కొంతమంది సోషల్? మీడియాలో పోస్టు చేయడంతో వైరల్?గా మారాయి.


**వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం**
గంట పాటు కురిసిన వర్షానికే నగరం ముంపునకు గురి కావడంపై వరంగల్? నగరవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్లే వరద నీరు రోడ్డు ఎక్కుతుందని వారు ఆవేదన చెందారు. గతంలో ఇదే పరిస్థితి తలెత్తినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనందువల్లే ఇవాళ ఈ పరిస్థితి వచ్చిందని వాపోయారు.

**భిన్నవాతావరణ పరిస్థితులు**
ఇటీవల కాలంలో వాతావరణంలో ఆకస్మిక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒక్కసారిగా కుంభవృష్టి వర్షాలు కురిసి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. డ్రైనేజీల నుంచి వరదనీరు రోడ్లపైకి చేరి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొనేటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి. అకాల వర్షాలవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రోజుల వ్యవధిలోనే కామారెడ్డి, మెదక్?, సంగారెడ్డి జిల్లాలను అతలాకుతలం చేసిన వర్షం తాజాగా వరంగల్? జిల్లాలో బీభత్సం సృష్టించడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

## బొప్పా రైతులకు మద్దతిచ్చినందుకు సిఐటియు జిల్లా అధ్యక్షులుపై, బైండోవర్ కేసులు

**టి మీడియా, సెప్టెంబర్ 7, అన్నమయ్య జిల్లా:**
రైల్వే కోడూరులో ఒకటిన్నర నెలల నుండి, బొప్పాయి రైతులకు, గిట్టుబాటు ధర లేక, ఇతర రాష్ట్రాల సెట్లు, స్థానిక దళారులు, సిండికేట్, రైతులను మోసం చేస్తున్నందుకు, వారి చేస్తున్న న్యాయమైన పోరాటానికి, సంఘీభావంగా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించి అండగా నిలబడినందుకు, ఎటువంటి నోటీసు లేకుండా కోడూరు పోలీసులు, ఎమ్మార్వో తో మాట్లాడాలని, చెప్పి బైండ్ ఓవర్ కేసులు, పెట్టారని. చంద్రశేఖర్ తెలిపారు. రైతులను మోసం చేస్తున్న, దళారుల పైన కేసులు పెట్టకుండా, దళారుల మోసాలను, రైతులకు అండగా నిలబడే నందుకు, బైండోవర్ కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఎటువంటి తప్పు చేయకుండానే,నన్ను బెదిరించడానికి, ఈ నోటీసులిచ్చి, ఎమ్మార్వో దగ్గర సరెండర్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారులు కలెక్టర్ గారికి ఫిర్యాదు మేరకే బైండోవర్ కేసులు పెట్టారని భావిస్తున్నట్లు తెలిపారు. కేసుల ద్వారా ఉద్యమాలను ఆపలేరని, రైతులను మోసం చేయలేరని, వాళ్ల మోసాలని, వాళ్ళ దోపిడీని, బయట పెట్టినందుకు, ఈ కక్ష సాధింపులు అన్నారు. అసంఘటితంగా ఉన్న రైతులను ఐక్యం చేసి సంఘాల కమిటీలు పెట్టి,రైతుల పోరాట ఫలితమే ఐదు రూపాయల నుంచి 8 రూపాయలకు ధర పెంచుకోగలిగారనితెలిపారు. టన్నుకి మూడు వేల రూపాయలు, పెంచుకోగలిగామంటే, రైతుల పోరాట ఫలితమే అన్నారు. టన్నుకి 100 కేజీల సూటు, 50 కేజీలకు తగ్గించుకోగలిగామన్నారు. ఇన్ని రోజులు గా కలెక్టర్ చేసిన తొమ్మిది రూపాయల ధరణి కనీసం నిలకడగా పోరాట ఫలితంగా నిలబెట్టుకోగలిగామన్నారు. 26 నుంచి ధర తగ్గించినప్పుడే శాంతియుతంగా సమ్మె చేయాల్సి వచ్చింది అన్నారు. కలెక్టర్ కృషిని అభినందిస్తున్నామని, ఓ పక్క రైతులని ప్రశ్నించాలని,చెబుతూనే, దళారులు, సెట్లు, మోసాలని ప్రశ్నించే చంద్రశేఖర పై కేసులు పెట్టించడం ఏమిటని ప్రశ్నించారు. రైతుల హక్కుల కోసం, రాజీ పడే సమస్య లేదని, వారికి మద్దతు ధర కనీసం నిలకడగా 15 రూపాయలు గిట్టుబాటు ధర చేసేంతవరకు పోరాడుతామన్నారు.

ప్రభుత్వం కంట్రోల్ చేయాలంటే, 2019 వరకు ఉన్న లైసెన్స్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు, దళారీ వ్యవస్థను అరికట్టాలన్న, ఉచిత క్రాప్ ఇన్సూరెన్స్, నాణ్యమైన విత్తనాల కోసం, ఎరువుల కోసం, రైతు సమస్యలు, కార్మికుల సమస్యలు, కూలీల సమస్యలు, పేద ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామన్నారు. ఇటువంటి తప్పుడు విధానాలని ప్రతి ఒక్కరూ, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు.



PROCEEDINGS UNDER SECTION 126 of BNSS.

SUMMONS AND SHOW CAUSE NOTICE TO RESPONDENT FOR SECURITY PROCEEDINGS FOR GOOD BEHAVIOUR.

(UNDER SECTION 130 AND 132 of BNSS)

To,
Chinthala Chandrasekhar, S/o Kondaiah, Age.54 years, Narasarampet, Kodur town of Annamayya district CITU district president.

@@@

Whereas it has been to appear to me by the Station House Officer, Kodur PS vide his report u/s 126 of BNSS. Dated 06.09.2025 (copy enclosed) and I am satisfied for the reasons mentioned there in that you are taking all the precautions to conceal your presence in order to create law and order problem and there is a reason to believe that concealing yourself with a view to do other illegal activities.

Your are hereby required to attend in person before the Executive Magistrate Court Kodur, at to show cause as to why you should not be required to enter in to a bond for Rs.2,00,000/- and also be give security for good behavior for the term of 1 years.

Given under my hand, the seal of this court on the day of 2025.

Tahasildar & Mandal Executive Magistrate, Rly Kodur.

(Respondent)

Chinthala Chandrasekhar, S/o Kondaiah, Age.54 years, Narasarampet, Kodur town of Annamayya district CITU district president.

## గొందిగూడెంలో మెడికల్ క్యాంపు

**టి మీడియా, సెప్టెంబర్ 7,పినపాక ప్రతినిధి:**




లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో ఆదివారం గొందిగూడెంలో షుగర్ మరియు బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెడికల్ క్యాంపుకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సెవెంత్ రీజియన్ చైర్మన్ సాతులూరి సత్యనారాయణ హాజరయ్యారు. క్యాంపులో సుమారు 150 మంది ఉచితంగా పరీక్షలు చేయించుకున్నారు. క్యాంపుకు డాక్టర్ అజయ్ ప్రకాష్ ఎండి, సిద్ధార్థ ఒకేషనల్ కాలేజీ విద్యార్థులు వాలంటీర్ గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ప్రెసిడెంట్ ఎన్ సత్య ప్రకాష్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ నంబూరి వెంకటేశ్వర్లు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లిలో మళ్లీ అగ్ని ప్రమాదం

**టి మీడియా, సెప్టెంబర్ 7, హైదరాబాద్:**



రంగారెడ్డి జిల్లా మైలార్ దేవ్ పల్లిలో మళ్లీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ డివిజన్‌లోని టాటా నగర్‌లో ప్లాస్టిక్ తయారీ సంస్థకు చెందిన గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆదివారం గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలతోపాటు భారీగా మంటలు వ్యాపించాయి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు.రెండు ఫైరింజన్లతో దాదాపు రెండు గంటలు పాటు శ్రమించి.. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇక ఆదివారం సెలవు దినం కావడంతో.. గోదాంలో సిబ్బంది ఎవరు లేరని తెలుస్తోంది. ఈ ప్రమాదానికి గల కారణాలను పోలీసులు అన్వేషిస్తున్నారు. అందులో భాగంగా ఈ ఘటన జరిగిన సమయంలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.




## రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు

- తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు కండువాలి

**టి మీడియా, సెప్టెంబర్ 7, ఖమ్మం:**
నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్‌కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, ఎనికే జానకిరామయ్య, కోసూరి రాజాబాబు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్, యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా గణనాథుని శోభయాత్ర

**టీ మీడియా, సెప్టెంబర్ 7, మేడ్చల్:**



దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్ 28 వ వార్డు రాజీవ్ గాంధీ నగర్ గణనాథుడు నవరాత్రులు పూజలు అందుకొని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా ఆటపాటలతో విఘ్నేశ్వరుడు శనివారం సాయంత్రం శోభయాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొని వేలంపాటలో లడ్డు పొందిన వారికి అందజేశారు లడ్డు అందుకున్న వారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాగణపతి ప్రసాదం మాకు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అసత్యపు ఆరోపణలుకు ఖండన

- పాతపల్లి రవికుమార్ యాదవ్

**టీ మీడియా,సెప్టెంబర్ 7,రామగుండం ప్రతినిధి :**




యాదవ సంఘం లో ఏ కార్యక్రమం జరిగిన అందరి నాయకులని పిలుస్తున్నాం.ఎవర్ని పిలవద్దు అని మాకు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ చెప్పలేదు.అది అబద్ధం అని రామగుండం నగర యాదవ సంఘం అధ్యక్షులు పాతపల్లి రవికుమార్ యాదవ్ ఆదివారం అన్నారు.గోదావరిఖని యాదవ్ సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఎవర్ని పిలవద్దు అని మాకు ఎవరు చెప్పలేదు అది అబద్ధం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ పై అసత్యపు ఆరోపణలు చేసిన బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి సోషల్ మీడియాలో చేసిన అసత్యపు ఆరోపణలు అబద్ధం యాదవ్ సంఘం నాయకులకు ఎమ్మెల్యేగా నన్ను ఒక్కడినే పిలవాలి ఇతర రాజకీయ పార్టీల నాయకులను పిలవద్దు అని మాకు ఏ నాయకులు చెప్పలేదు అని అధ్యక్షులు పాతపల్లి రవికుమార్ యాదవ్ అన్నారు.యాదవ్ సంఘంలో మల్లన్న పట్నాల గాని శ్రీకృష్ణాష్టమి వేడుకలకు,అన్ని రాజకీయ పార్టీలను పిలిచి వారికి గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు.యాదవ సంఘం అన్ని కుల సంఘాల నాయకులను అన్ని రాజకీయ పార్టీల ఎప్పుడు మేము తక్కువ చేసి చూడలేదన్నారు.ఇలా యాదవ సంఘంపై అసత్యపు ఆరోపణలు చేయకూడదని సూచించారు.

## అభివృద్ధి పథంలో తోమాలపల్లి

**టీ మీడియా, సెప్టెంబరు 7,పెబ్బేరు :**



పెబ్బేరు మండల%శీ% తోమాలపల్లి గ్రామంపై ప్రతేక శ్రద్ధ తీసుకోని మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ గారు గౌరవ వనపర్తి శశానసభ్యులు మేఘారెడ్డితో మాట్లాడి ప్రత్యేక హెూదా కింద కొన్నింటి గంగమ్మ భర్త కొనింటి కృష్ణయ్య కు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించడం జరిగింది అట్టి ఇందిరమ్మ ఇంటి భూమి పూజ ఈ రోజు గ్రామ కాంగ్రేస్ నాయకుల ఆధ్వర్యంలో ముగ్గు పోసి కొబ్బరికాయ కొట్టడం జరిగింది.ఎమ్మెల్యే మేఘారెడ్డి తోమాలపల్లి గ్రామ పంచాయతీ బిల్డింగ్ ఓపెనింగ్ కార్యక్రమం కు వచ్చిన రోజు మీకు కూడా ఇల్లు మంజూరు చేయిస్తాను మీరు కూడా ఇల్లు కట్టుకోండి అని అక్కడికకడే మాకు మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారంగా మాకు ఈ రోజు ఇందిరమ్మ ఇంటిని శా %శీ%క్షన్ చేయించిన గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి కి ధన్యవాదములు తెలపడం జరిగింది . కార్యక్రమంలో సీనియర్ కాంగ్రేస్ నాయకులు మహాదేవయ్య, చంటి(మొగులన్న),కొన్నింటి రాముడ ఉమేష్ గౌడ్ గ్రామ అధికారి వీరేష్ యూత్ అధ్యక్షులు శివకుమార్,కొన్నింటి అశోక్ లబ్దిదారులు పాల్గొనడం జరిగింది.



## వృద్ధాశ్రమానికి బియ్యం ,నిత్యావసరాలు వితరణ

**టి మీడియా, సెప్టెంబర్ 7,పినపాక ప్రతినిధి:**
స్థానిక వ్యాపారస్తుడు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బచ్చు స్వరాజ్యరావు కుమారుడు నాగ ధీరజ్ కుమార్ గుప్తా 12వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అశ్వాపురం మండలం,మంచి కంటి నగర్ లోని ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి 25 కిలోల బియ్యం, నిత్యవసరాలు, కూరగాయలు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పినపాక నియోజకవర్గం కో ఆప్షన్ సభ్యులు కోటగిరి సందీప్, జిల్లా కార్యవర్గ సభ్యులు రేపాక సత్యనారాయణ, ఆశ్రమ నిర్వాహకులు షహనాజ్ బేగం మహరాజ్ దంపతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**టి మీడియా, సెప్టెంబర్ 7,పినపాక ప్రతినిధి :**
ఏడూళ్ళ బయ్యారం 33/11కె వి సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తులు మరియు 33కేవీ ఏడూళ్ళ బయ్యారం ఫీడర్ లో రెండవ 33కేవీ లైన్ పని జరుగుతున్నందున సోమవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బయ్యారం సబ్ స్టేషన్ పరిధి లో గల ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ జి వేణుగోపాల్ తెలిపారు. బయ్యారం, బయ్యారం క్రాస్ రోడ్డు, ఎంపీడీవో ఆఫీసు, తహసిల్దార్ ఆఫీసు, గవర్న మెంట్ హాస్పిటల్ ఏరియా, కస్తూర్బా గాంధీ స్కూల్, మినీ గురుకులం స్కూల్ ఏరియాలలో మరియుభూపాలపట్నం, పినపాక, సీతంపేట, గోపాలరావు పేట, తోగ్గూడెం, గోవిందాపురం, నారాయణ పురం, బోటిగూడెం, మడతన కుంట, ఉప్పాక, ఎల్లా పురం, ఐలాపురం, గొట్టెల్ల, సీతారాంపురం, సింగిరెడ్డి పల్లి, పాతరెడ్డి పాలెం, చింతల బయ్యారం, వెంకటరావుపేట, జగ్గారం, మొద్దులగూడెం, వేంకటేశ్వర పురం, మల్లారం, రాజు పేట, గడ్డం పల్లి, పొట్ల పల్లి, గడ్డిగూడెం గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# జియా సర్‌కు జోహార్లు

- మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి, మాజీ ఎంపీ తమ్మినేని, సంతాపం
- టి మీడియా నివాళులు

**టి మీడియా, సెప్టెంబర్ 7, ఖమ్మం :**
యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోశాధికారి, ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్, సీపీఐ(ఎం) రాష్ట్ర సీనియర్ నాయకులు సయ్యద్ జియావుద్దీన్ (76) గుండెపోటుతో శనివారం అర్ధరాత్రి సమయంలో ఆకస్మికంగా మృతిచెందారు. ఖమ్మం ముస్తఫానగర్‌లోని ఆయన స్వగృహంలో ఉండగా గుండెపోటుకు గురయ్యారు. వెంటనే కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా మరణించారు. జూన్ 8, 1950లో జియావుద్దీన్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడులో జన్మించారు. ఆయనకు భార్య ముస్తారీబేగం, కుమారుడు జావీద్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు జావీద్ నవతెలంగాణ దినపత్రిక ఖమ్మం రీజినల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. జియావుద్దీన్ భౌతికకాయాన్ని ఉపాధ్యాయ, వామపక్షాలు, వివిధ పార్టీల నేతలు, జర్నలిస్టులు, అధికార అనధికారులు సందర్శించారు.

**పలువురి సంతాపం**
ముస్తఫానగర్‌లోని స్వగృహంలో జియావుద్దీన్ భౌతికకాయం ఉండగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సందర్శించి నివాళులు అర్పించారు. ఉదయం 10 గంటల సమయంలో సందర్శనార్థం భౌతికకాయాన్ని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యాలయానికి తీసుకుని రాగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, టీఎస్ యూటీఎఫ్ నాయకులతో కలిసి పార్టీ జెండాతో పాటు యూనియన్ జెండాలను కప్పారు. కుమారుడు జావీద్, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ బి.వెంకట్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ





సభ్యులు బండారు రవికుమార్ తదితరుల సంతాప సందేశాలను పంపారు. జడ్పీకో ఆప్షన్ మెంబర్‌గా, ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయ సంఘం నేతగా, సీపీఐ(ఎం)తిరుమలాయపాలెం మండలం మాజీ కార్యదర్శిగా జియావుద్దీన్ సర్ అందించిన సేవలను కొనియాడుతూ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రంజాన్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు.

**సమస్యలపై గళమెత్తిన జియావుద్దీన్**
ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయసంఘం నేతగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసీ విద్యార్థులకు అందుతున్న మెనూపై జియావుద్దీన్ సర్ ఆందోళనలు చేపట్టారని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ ఆలిండియా కోశాధికారి ఎం.సాయిబాబు, స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అఖిలభారత కార్యదర్శి చావా రవి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్, ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని తదితరులు పేర్కొన్నారు. ఐటీడీఏ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్య అందేలా కృషి చేశారని తెలిపారు. టీచర్‌గా, ఆశ్రమ స్కూల్ హెడ్మాస్టర్‌గా, వార్డెన్‌గా చింతూరు మండలం గూడూరు మొదలు వీఆర్‌పురం మండలం సోములగూడెం, భద్రాచలం మండలం కొత్తూరు నారాయణపురం వరకు ఏజెన్సీ ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేశారని చెప్పారు. సీపీఐ(ఎం) తిరుమలాయపాలెం మండల కార్యదర్శిగా ఏడు పంచాయతీలు, ఓ ఎంపీటీసీ ఆ పార్టీకి దక్కేలా కృషి చేశారన్నారు. జడ్పీ కోఆప్షన్‌మెంబర్‌గా పనిచేసి సమావేశాల్లో ప్రజా సమస్యలపై గళమెత్తారని, అందరి మన్ననలు చూరగొన్నారని తెలిపారు. ఆదర్శ కమ్యూనిస్టుగా నిబద్ధతతో వ్యవహరించారన్నారు. టీఎస్‌యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోశాధికారిగా ఆడిట్ రిపోర్టు నిర్వహణలో అద్భుత ప్రతిభ చూపారన్నారు. సంతాప సభలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖరరెడ్డి, మల్లారెడ్డి, శాంతి, జ్ఞానమంజరి, రాజు, కోశాధికారి లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, వివిధ జిల్లాల బాధ్యులు ఎం.వెంకటేశ్వర్లు, సైదులు, వెంకటేశం, అనీల్, రంజిత్‌కుమార్, యాకూబ్, వెంకటేశం, శ్యాంబాబు, ఖమ్మం జిల్లా ఆఫీస్‌బేరర్లు బుర్రి వెంకన్న, వల్లంకొండ రాంబాబు, బి.రామదాసు, బి. నాగేశ్వరరావు, ఎం. నర్సయ్య, బి.ప్రశాంతి, నాగుల్‌వలీ, రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర నాయకులు మౌలానా, సైబర్ క్రైం ఏసీపీ ఫణీంద్ర, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి.సోమయ్య, బత్తుల హైమావతి, ఎం.సుబ్బారావు, పొన్నం వెంకటేశ్వర్లు, బుగ్గవీటి సరళ, రాజారావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, అన్నవరపు సత్యనారాయణ, బ్రహ్మాచారి, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, యర్రా శ్రీనివాస్, మాదినేని రమేశ్, బంతు రాంబాబు తదితరులు పాల్గన్నారు.

## టి మీడియా నివాళులు

జియాసర్ మరణవార్త తెలియ గానే జర్నలిస్ట్ టి మీడియా (డిజిటల్) చైర్మన్ శనగపాటి మురళి కృష్ణ ముస్తఫా నగర్‌లోనీ జియాసర్ ఇంటికి వెళ్ళి మృతదేహంకు నివాళులు అర్పించారు. జావేద్‌ని ఓదార్చారు.





# పైసా పైసా కూడబెట్టి చిట్టీలు వేస్తే
# రూ.40 కోట్లతో జంప్..

**టి మీడియా, సెప్టెంబర్ 7, అంబేద్కర్ కోనసీమ:**
జిల్లాలో చీటీల పేరుతో ఘరానా మోసం వెలుగుచూసింది. రూ.40 కోట్లతో చీటీల వ్యాపారి పరారయ్యాడు. ఐ.పోలవరం మండలం మురమళ్ల గ్రామానికి చింతలపూడి వీర శంకరరావు%ఔ% సుమారు 30 సంవత్సరాల క్రితం చిన్న చిన్న చీటీలతో ఈ వ్యాపారాన్ని ప్రారంభించాడు. క్రమంగా వ్యాపారస్తులు, ప్రముఖులతో పరిచయాలు పెంచుకుని ఐదు లక్షల నుంచి కోటి రూపాయల చీటీలను నడపడం మొదలుపెట్టాడు. చుట్టుపక్కల వాళ్లతో స్నేహంగా ఉంటూ చీటీలు కట్టించాడు. దీంతో చాలాకాలంగా ఈ వ్యాపారం నిర్వహించడంతో.. చాలా మంది వీర శంకరరావును నమ్మి చీటీలు వేశారు.అయితే, చీటీ కాలపరిమితి పూర్తయిన వారికి కూడా వడ్డీతో సహా సొమ్మును తిరిగి చెల్లించకుండా అందరినీ మోసం చేశాడు. గత నెల 28వ తేదీన తన భార్య, పిల్లలతో సహా పరారయ్యాడు. బాధితులు డబ్బు కోసం ఇంటికి రాగా తాళం వేసి కనిపించింది. వారం రోజులుగా కనిపించకుండా పోవడంతో మోసపోయిననట్లు గుర్తించారు బాధితులు. ఫోన్లు కూడా స్విచ్ ఆఫ్ అని వస్తుండటంతో లబోదిబోమంటున్నారు.గత కొద్ది నెలలుగా చీటీలు వేసి, తమ డబ్బులు తిరిగి ఇస్తామంటూ నమ్మబలికి, తీరా సమయం వచ్చాక కుటుంబం అంతా డబ్బులతో పరారయ్యారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితులు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, పోలీసులను ఆశ్రయించారు. బాధితుల్లో ఎక్కువ మంది రోజువారి కూలీలు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, చిరు వ్యాపారులే ఉన్నారు.రోజు వారీ కూలీ పని చేసి రూపాయి రూపాయి పోగు చేసుకుని చీటీలు కట్టామని, ఇప్పుడు కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా పారిపోయారన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ

**టీ మీడియా, సెప్టెంబర్ 7, కొణిజర్ల :**
సమాజంలో ప్రతి ఒక్కరూ తమ శక్తి మేర సమాజంలో నిరుపేదలకు చేయూతన అందించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మోటపోతుల బాబురావు పేర్కొన్నారు. ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టరేట్ అవార్డు డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఆదివారం ఖమ్మం పట్టణంలోని రఘునాథపాలెం సమీపంలో మదర్ తెరిసా ఆశ్రమలో అంగవైకల్యం ,డెఫెండం బ్లైండ్ వివిధ రకాల వైకల్యం నిరుపేద విద్యార్థులు బాబురావు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేయటంతో పాటు పత్రికా రంగంలో పేరు ప్రఖ్యాతలో పొందటం తో ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో డే స్ప్రేయింగ్ అమెరికా ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో తను గుర్తించి డాక్టరేట్ పట్టాను పురస్కారాన్ని అందించటం చాలా సంతోషంగా వుంది అని అన్నారు. ఈ ఆనంద సమయాన్ని పురస్కరించుకొని మదర్ తెరిసా ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ నాయకులు బెస్త సంజీవరావు,చింతల రవి, నీరుడు రాంబాబు, సంక గణేష్ రామకృష్ణ అనిత ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే చర్యలు

- ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక

**టీ మీడియా, సెప్టెంబర్ 07, కాచిగూడ:**
ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలుతీసుకుంటామని ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ అనుమల శ్రీనివాస్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాచిగూడట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ.శ్రీనివాస్ ఆధ్వర్యంలోఆదివారం కాచిగూడ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ఫూట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణాలను ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ, ట్రాఫిక్ సిఐ సిబ్బందితో తొలగించారుఅనంతరం ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే కేసులు నమోదు చేసి, నెల రోజులు జైలు శిక్ష విధించబడుతుందని పేర్కొన్నారు. అక్రమ పార్కింగ్‌తో స్థానికులు, వాహనదారులు, బాటసారులు, ఇబ్బందులు పడుతారని పేర్కొన్నారు. పాదచారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం కోసం రోడ్లపై వ్యాపారాలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడితే 8712660646కు సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.



# కేంద్ర ప్రభుత్వ విధానాలతో పత్తి రైతులకు నష్టం

- బండారి రవికుమార్

**టి మీడియా, సెప్టెంబర్ 7, ఆసిఫాబాద్ :**
కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలో పత్తి రైతులకు తీరని నష్టం వాటిల్లే అవకావముందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కుశాన రాజన్న అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ప్రతి పంటపై ఉన్న 11 శాతం టారిఫ్‌ను సున్నాకు తేవడంతో దేశంలోని పత్తి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వచ్చే పదివేల కోట్ల పత్తి దేశానికి చేరే ప్రమాదం ఉందని, దీనితో దేశంలోని రైతుల పంట ధర తగ్గుతుందన్నారు. పెట్టుబడి దారి దేశాలకు సహకరించే విధంగా నరేంద్ర మోదీవ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అమెరికాకు సహకరించే విధానంలో భాగంగా దేశ రైతులను దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో రైతులతో పాటు, జిన్నింగ్ మిల్లుల యజమానులు కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో యూరియా కొరత సృష్టిస్తున్నారని అన్నారు.రైతులకు యూరియా పంపిణీపై నిర్దిష్ట విధానం లేకపోవడమే కొరతకు కారణమన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు పీఆర్‌సీ కోసం చేస్తున్న ఉద్యమానికి మద్దతు పలకనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపాల్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల కార్యదర్శులు సంకె రవి, దర్శనాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు దుర్గం దినకర్, కార్తీక్, రాజేందర్, ఆనంద్, టీకానంద్ పాల్గొన్నారు.




## నేడు స్థానిక ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం

**టీ మీడియా,సెప్టెంబర్ 07,సింగరేణి(కారేపల్లి) :**
ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి సోమవారం రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధిలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీ.శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి మండలంలోని (16) ఎంపీటీసీ స్థానాల కు సంబంధించి అన్ని గ్రామపంచాయతీలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డులపై డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించటం జరిగిందని తెలిపారు. దీనిపై రాజయకీయ పార్టీలు, ప్రజాప్రతినిధుల సమావేశంలో చర్చించటం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా పై అభ్యంతరాలు స్వీకరించటం జరుగుతుందన్నారు. తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా 10వ తేదిన ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.



## బీసీ కాలనీలో హ్యాండ్ బోరు

- ప్రారంభించిన కొత్తగట్టు ఎలీషా శ్రీనివాస్

**టీ మీడియా, సెప్టెంబర్ 7 ,కామేపల్లి:**
కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలోని బి సి కాలనీ లో యునైట్ వన్ సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి హ్యాండ్ బోరును ఆదివారం ప్రారంభించారు.కాలనీవాసు లకు తాగునీటి సౌకర్యార్థం హ్యాండ్ బోర్వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కె.ఎలీషా శ్రీనివాస్,రూతు,యునైట్ వన్ సేవ సొసైటీ ప్రెసిడెంట్ కె.నీల్ కుమార్,సెక్రటరీ కె.నిరంజన్, గ్రామ పెద్ద లు దేవండ్ల రామకృష్ణ,ఆనందరావు, నాగయ్య,గుండ్ల రమేష్,రాంబాబు, ఖమ్మం కు చెందిన సందీప్,రఘు,కాలనీ వాసులు పాల్గొన్నారు.కాగా హ్యాండ్ బోరు ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయం మెరుగు పరిచి నందుకు యునైట్ వన్ సేవ సొసైటీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.





## కారేపల్లిలో లంబాడీల రాస్తారోకో

- బంజరాలపై రాజకీయ కుట్ర తిప్పికొడదాం

**టీ మీడియా, సెప్టెంబర్ 07, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లిలో లంబాడీలు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. లంబాడీల జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా లంబాడీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలనే రాజకీయ కుట్రను తిప్పికొడదామన్నారు. గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోని లంబాడీలపై జరుగుతున్న విషప్రచారాన్ని అపాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీల స్థితిగతులపై స్పష్టమైన నివేదకను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు బానోత్ బన్సీలాల్, వాంకుడో కోటేశ్వరరావు, భూక్య సురేష్, బానోత్ రాములు నాయక్, మాలోత్ దేవ్ సింగ్ నాయక్, భానోత్ శంకర్ నాయక్, భూక్య రామకోటి రాథోడ్, గుగులోత్ దంజిలాల్, భూక్య సుజాత, గుగులోతు మాన్‌సింగ్, మాలోత్ బాలు, బానోత్ మోహన్, అజ్మీర నాగేశ్వరరావు, గుగులోత్ మంగ్యా, అజ్మీర బిచ్చానాయక్, జర్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా పంపిణిని తనిఖీ చేసిన తహసీల్దార్

**టీ మీడియా, సెప్టెంబర్ 7, సింగరేణి(కారేపల్లి) :**
కారేపల్లి సొసైటీలో రైతులకు కూపన్లపై యూరియా పంపిణిని ఆదివారం సింగరేణి తహసీల్దార్ అనంతుల రమేష్, ఎస్సై బ్కెరు గోపీ లు తనిఖీ చేశారు. సొసైటీ గోడౌన్‌లో ఎరువులను, స్టాక్ రికార్డులను వారు పరిశీలించారు. కూపన్ల వారిగా రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను పంపిణి చేయాలని సొసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావుకు సూచించారు. యూరియా కొరత ఉందని రైతులు అపోహ పడవద్దన్నారు. ప్రతి రోజు సొసైటీ ద్వారా యూరియా పంపిణి జరుగుతుందని వారు తెలిపారు. యూరియా పంపిణిలో రైతులు సొసైటీ సిబ్బందికి, వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. వీరి వెంట సొసైటీ డ్కెరక్టర్ దేగల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ర్యాప్ ముఠా అరెస్ట్

- రూ.14 లక్షల నగదు, కారు,స్వాధీనం

**టి మీడియా, సెప్టెంబర్ 7, చీరాల (బాపట్ల జిల్లా) :**
తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తామని ఓ నగల వ్యాపారిని ఆశపెట్టి నమ్మబలికి.. ర్యాప్ వేసిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్పి తుషార్‌డూడీ ఆదేశాలతో చీరాలలో రూరల్ పోలీసులు నిర్వహించిన విజయవంతమైన ఆపరేషన్‌లో ఆదివారం ఈ ర్యాప్ ముఠా పట్టుబడింది. ఈపురుపాలెం పోలీస్‌స్టేషన్‌లో చీరాల డిఎస్పి మెయిన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇందుకు సబంధించి తెలిపిన వివరాల ప్రకారం%ఔ% కర్ణాటక ప్రాంతానికి చెందిన నాగరాజు స్వర్ణకారుడు. అదే రాష్ట్రంలోని కొప్పల్ జిల్లా గంగావతి గ్రామానికి చెందిన ఏడుగురు ర్యాప్ ముఠాలో ఎ1 గా ఉన్న సాతుపాటి యువరాజు అనే వ్యక్తి గత నాలుగు నెలల క్రితం కుమార్ అనే పేరుతో బంగారు వ్యాపారి నాగరాజుకు ఫోన్ చేశారు. తమ వద్ద బంగారం ఉందని తక్కువ ధరకే ఇప్పిస్తామని నమ్మబాలికారు. నాగరాజును, అతని సోదరుడిని గత నెల ఆగస్టు 20న కర్ణాటక నుండి చీరాల ఆటోనగర్‌కు పిలిపించారు. సాతుపాటి యువరాజు, వారిద్దరిని కలిసి అతని వద్ద ఉన్న బంగారు ఆభరణాలలో ఒకటి చూపించి బేరం కుదుర్చుకున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం నాగరాజు, ఆయన సోదరుడు కర్ణాటక నుండి చీరాలకు రూ.14 లక్షల నగదుతో వచ్చారు. ఎ1గా ఉన్న యువరాజు ఆటోనగర్‌లోని రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్న పొలాల వద్దకు వీరిని తీసుకెళ్లి వేరే వ్యక్తులు వస్తారని నమ్మించి వెళ్లిపోయారు. కాసేపటికే మరో ఆరుగురు బేతాడి శశి కుమార్, నాగరాజు, దొడ్డ గజ్జిలేరు కిషోర్ కుమార్, ఎస్ రవికుమార్, కావాటి హరీష్, చప్పిడి మురళీకృష్ణ (కర్ణాటక రాష్ట్రం వారు) అక్కడికి వచ్చి.. బాధితుడు నాగరాజును బెదిరించి కత్తితో దాడి చేసి.. డబ్బు లాక్కుని పరారయ్యారు. నిందితులను పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ముఠా కదలికలను గుర్తించి, వారిని ప్రకాశం జిల్లా దోర్నాల వద్ద 24 గంటల్లోపే పట్టుకుని రూ.14 లక్షల నగదు, కారు, 2 సెల్‌ఫోన్లు వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు.





# అనుమతులు లేకుండా నిర్మాణాలు
## 700 కోట్లు ఆదాయానికి ఎసరు!

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో:**
హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధిలో కొందరు అనుమతులు లేకుండానే అంతస్తులు నిర్మిస్తున్నారు. స్థలాల విలువ భారీగా పెరగడంతో 40 నుంచి 60 గజాల్లో 6,7 అంతస్తులు నిర్మించి అద్దెలకు ఇస్తున్నారు. నార్సింగి, శంషాబాద్, పుప్పాలగూడ, కోకాపేట వంటి ఖరీదైన ప్రాంతాల్లో అధికంగా జరుగుతున్నాయి. గతంలో ఇలాంటి 6 వందల వరకు ఇలాంటి భవనాలను గుర్తించిన అధికారులు అందులో 6 అంతస్తుల దాటిన సుమారు 250 భవనాలను పాక్షికంగా కూల్చేశారు. మళ్లీ కొన్ని సంవత్సరాలకే నిర్మాణాలు చేపట్టారు.

**అంతస్తుకో రేటు**
ఆక్రమణదారులకు, అధికారుల మధ్య లోపాయికారీ సంబంధంతో అంతస్తుకు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే.నార్సింగి పుర పరిధి గౌలిదొడ్డిలో గతంలో ఓ వ్యక్తి హెచ్ఎండీఏ నుంచి అనుమతులు లేకుండానే సెల్లార్‌తో పాటు జీ ప్లస్ 5 భవనం నిర్మించారు. పనులు చివరి దశకు రావడంతో అప్పుడు అధికారులు రంగంలోకి దిగుతున్నారు. అనంతరం తూతూమంత్రంగా భవనం కూల్చి చేతులు దులుపేసుకుంటున్నారు.ఇటీవల నగర శివార్లలో వందల ఎకరాల్లో ఉన్న విల్లా ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే హెచ్ఎండీఏ ఎన్‌వోసీ జారీ చేసింది. అనంతరం ఇక్కడ విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.

**700 కోట్లు ఆదాయానికి ఎసరు**
ఐదు అంతస్తుల్లోపే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు అనుమతులు ఇచ్చే అధికారం ఉంది. ఆ తర్వాత హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థను ఆశ్రయించాల్సిందే. కొందరు పూర్తి అనుమతులు తీసుకోకుండానే స్థానికంగా ఉన్న అధికారులను ప్రసన్నం చేసుకొని పనికానేస్తున్నారు. కొందరు ఐదు అంతస్తుల వరకు అనుమతులు తీసుకొని 6, 7 వరకు కట్టిస్తున్నారు.

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధి ప్రభుత్వ ఆస్తుల రక్షణకు డీఎస్పీ స్థాయి అధికారితోపాటు ఎస్ఐ, సీఐ, కానిస్టేబుళ్లతో కూడిన విజిలెన్స్ బృందం ఉంది. పరిస్థితిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వరకే తమ విధి అని అధికారులు చెబుతున్నారు.హెచ్ఎండీఏకు అనుమతుల ద్వారా ప్రతీ సంవత్సరం దాదాపు రూ.వేయి కోట్ల ఆదాయం వస్తోంది. అక్రమ నిర్మాణాలతో మరో రూ.500 నుంచి 700 కోట్లు ఆదాయానికి ఎసరు పెడుతున్నారు.అడిగినంత చదివించుకుంటే చాలు... తప్పుడు సమాచారం పొందుపరిచి ఎన్‌వోసీ జారీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.బిల్డ్ నౌ విధానాన్ని తీసుకు వచ్చిన ప్రభుత్వం : రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులకు అధునాతన సాంకేతికతతో రూపొందించిన 'బిల్డ్ నౌ' విధానాన్ని తీసుకు వచ్చింది. గతంలో హైదరాబాద్ మహానగరంలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఏఐ ఆధారిత వ్యవస్థ ప్రస్తుతం బల్దియాలోనూ అమల్లోకి వచ్చింది. పాత విధానంలో అనుమతుల జారీలో జాప్యం జరుగుతుందని గుర్తించి టీజీ బీపాస్ విధానాన్ని రద్దు చేసింది. పారదర్శకతను పెంచి మరింత సులభతరం చేసేందుకు దాని స్థానంలో బిల్డ్ నౌ విధానాన్ని ప్రవేశపెట్టింది. 500 చదరపు మీటర్ల లోపు విస్తీర్ణంలో నిర్మించుకునే భవనాలన్నింటికి 15 రోజుల్లోనే అనుమతులు జారీ చేయనున్నారు. అంతకుమించిన విస్తీర్ణంలో నిర్మించుకునే భవనాలకు 21 రోజుల్లో అనుమతులు ఇచ్చేలా గడువు విధించారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలతో

(మొదటిపేజీ తరువాయి..)

తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ.. పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. సుప్రీంకోర్టు నిర్దేశించిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది.కొన్ని గంటలుగా.. వాడీవేడిగా సాగిన ఈ సమావేశం ముగిసినట్లు సమాచారం.ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యేలు విడివిడిగా భేటీ అయ్యినట్లు తెలుస్తోంది. అయితే.. స్పీకర్ నోటీసులకు ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వగా.. మిగతా వారు కూడా వివరణ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో గొడవలు, నేతల మధ్య విభేదాలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గ నేతల మధ్య విభేదాల పరిష్కారం భాధ్యతను పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు అప్పగిస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.

## మరో బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ

(మొదటిపేజీ తరువాయి..)

అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాత్రివేళ బయటకు వెళ్లే వారు, రైతులు, వ్యవసాయ కార్మికులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సెప్టెంబర్ 8, 9 తేదీలలో వర్షాల తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉండటంతో తక్కువ ఎత్తున్న ప్రాంతాల్లో నీరు నిలిచిపోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైన వైద్య సహాయం, రక్షణ చర్యలు తక్షణం అందేలా రెస్క్యూ టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ ముందస్తు చర్యలు చేపడుతోంది.

## ప్రభుత్వమే మారాలేమో

(మొదటిపేజీ తరువాయి..)

త్యాగం చేయడానికైనా సిద్ధమని తెలిపారు. అందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని రాజగోపాల్‌రెడ్డి కోరారు. తాను అధికార పార్టీ ఎమ్మెల్యేను అయినా సరే ప్రజలకు అన్యాయం జరిగితే రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారు : తాను లాలూచీపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లి పదవి ఇస్తే చప్పుడు చేయకుండా కూర్చోనని, తనకు తమ ప్రాంత ప్రజలే ముఖ్యమని సీఎంకు చెబుతానని తెలిపారు. రాజగోపాల్‌రెడ్డి గట్టి వాడు కోట్లాడటానికి వెనుకాడరనే మీ నమ్మకాన్ని వమ్ము చేయనని హామీ ఇచ్చారు. భూమికి అన్నదాతకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుందని, అది విడదీయలేనిదని, భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదు అది ఒక స్టేటస్ అని అన్నారు. ట్రిపుల్ ఆర్‌లో మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారని తెలిపారు. వీరి సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, అవసరం అయితే కేంద్ర మంత్రులను కలుస్తానని హామీ ఇచ్చారు. మీకు న్యాయం జరిగేంత వరకు ఎమ్మెల్యేగా మీతో పాటు కలిసి పోరాడుతానని రాజగోపాల్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో నారాయణపురం మండలానికి చెందిన భూనిర్వాసితులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గెలుపు కోసం అడ్డదారులు

- ఆర్థిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్

**టి మీడియా, సెప్టెంబర్ 7, ఖమ్మం బ్యూరో:**

భక్త రామదాసు కళా క్షేత్రం లో ప్రత్యామ్నాయ పౌర సమూహం ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ "సర్" స్పెషల్ ఇంటెన్సివ్ రిజిస్ట్రేషన్ పేరుతొ బీహార్లో 65 లక్షల ఓట్లు తొలగించటాన్ని నిరసిస్తూ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు అధ్యక్షత వహించిన డా. రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఖమ్మం వాసి గణపతి లడ్డును 50 లక్షల పైన ఖరీదు కి కొనడం ఒక విషయమైతే గత నెల పాలస్తీనా ప్రజలకు మద్దతుగా ర్యాలీ జరగటం మరొక మంచి విషయం అన్నారు.




ఖమ్మం ప్రజలు మానవతా విలువలు , ప్రజాస్వామ్య విలువలు పట్ల ఎప్పుడూ సరైన దృక్పథంతో నిలబడతారని చెప్పారు. ముఖ్య వక్త పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో అధికారంలో వున్నవాళ్లు ఎన్నికలను ఏ రాష్ట్రంలో గెలవాలో , ఏ రాష్ట్రాలను వదిలి వేయాలో నిర్ణయించుకొని ఎలెక్షన్లను నిర్వహిస్తున్నారు. గెలవాలనుకున్న రాష్ట్రాలలో ఎక్కువ దశలలో ఎన్నికల నిర్వహణ జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణ అనేది రాజకీయ పార్టీల వ్యవహారం కాదని , ప్రజలకి ,ప్రజాస్వామ్యానికి సంబంధించినదని అన్నారు. ఎన్నికల కమిషనర్ల నియామకం లో చీఫ్ జస్టిస్ ను తప్పించి కేంద్ర మంత్రిని చేర్చటం ద్వారా విశ్వసనీయత దెబ్బతిందన్నారు. ఎన్నికలు ముగిసిన రోజు ప్రకటించిన వోటింగ్ శాతానికి , ఫైనల్ వోటింగ్ శాతానికి మధ్య 11 రోజుల సమయం పట్టిందన్నారు. చండీఘడ్ లో కేవలం 644 పోలింగ్ బూతుల సమాచారం రావటానికి 5 రోజులు పట్టటం హాస్యాస్పదం అన్నారు. ఆంధ్రా లో ప్రొవిషనల్ ,ఫైనల్ పర్సెంటేజీల మధ్య తేడా 12 .5 % గా ఉందన్నారు. గత లోకసభ ఎన్నికల లో ఈ శాతం 5 కోట్ల ఓట్లు గా ఉంది. ఈ తేడా లేకపోతె ప్రతిపక్ష పార్టీ లకు 305 సీట్లకు పైగా వచ్చేవన్నారు.

ఫేస్ 2 ఎన్నికల డేటా కనీసం స్టేట్ విస్ గా కూడా ఇంతవరకు లేదన్నారు. ఇందులో మెజారిటీ స్థానాలు ఎన్డీయే నెగ్గటం లో ఆశ్చర్యం లేదు. దేశంలో ఇంతవరకు ప్రొవిషనల్ ,ఫైనల్ ఓట్ల శాతాలలో 2 % కన్నా ఎపుడు వ్యత్యాసం లేదు. మొన్న యుపి లో ఈ వ్యత్యాసం 2 % మాత్రమే ఉంటె ఎన్డీయే సీట్లు తగ్గాయి. ఎన్నికల సంఘం మహా మాయాజాలం వల్ల ఎన్నికల ఫలితాల తర్వాత పోలింగ్ శాతాన్ని ప్రకటించటం జరుగుతుందన్నారు. సుప్రీం కోర్టు అడిగినా సరైన వివరాలు ఇవ్వటంలేదు. ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకోవటం కాదు ప్రభుత్వమే వోటర్లని సెలెక్ట్ చేసుకొంటుంది. ప్రభుత్వం నెమ్మదిగా ప్రజలకి. ఓట్ల చోరీని అలవాటు చేస్తోందని , ప్రజలు మేల్కొనక పొతే భవిష్యత్తు అంధకార మైతుందన్నారు. హిందూ రాజ్యం స్థాపిస్తామంటే జనసంఘ్ పార్ట్ కి వచ్చిన ఓట్లు అత్యధిక శాతం 9 .5 %. ఇప్పుడు అవినీతి , ఎమర్జెన్సీ పేరుతొ అనేక ప్రతిపక్షాల సహకారంతో నెమ్మదిగా అధికారం లోకి వచ్చినవాళ్ళు ఇప్పుడు తప్పుడు ఓట్లతో వాళ్ళ హిందూ ఎజెండాను ముందుకు తీసుకు వస్తున్నారు. ఈ దేశం ఒక్క ఆత్మ ఎన్నికల ప్రజాస్వామ్యం లో ఉంది. దీని ఖమ్మం ప్రజలు వదలకుండా పోరాడాలన్నారు.

### తల్లి పాల బలము

1 .ఆ.వె.
తల్లి పాలబలము తనసంతుకే మేలు
ఇతరపాలు పుష్టి నివ్వ లేవు
ఎన్ని రోగములను ఎదిరించునోగదా
మానకండి పాలు మాతలార !

2 .ఆ.వె.
అందము చెడుననెడి దాతల్లి స్వార్థము
కన్న శిశువు పైన కరుణ మాను
మూడు నెలలు అయిన మురిపాల నివ్వక
గోసపుచ్చి యిచ్చు సీసపాలు !

3 .ఆ.వె.
నగర పోకడలకొ,నారి అందానికో
పాలనివ్వకుండ పట్టు బట్టు
బాలుడేడ్చినపుడు పాలసేపులు వచ్చు
పారబోయును గాని పాప కిడదు !

4 .ఆ.వె.
ఉగ్గుపాలు కల్తి,ఉప్పు, పప్పులు కల్తి
కంటి చూపు కల్తి,కరుణ కల్తి
గాలి, నీరు కల్తి, గ్రామమంతా కల్తి
కన్న తల్లి పాలు కల్తి గాదు !

5 .ఆ.వె.
తల్లులార మీకు దండాలు పెడతాము
కన్న బిడ్డ సుఖము గాంచ మేలు
కన్న సంతు శక్తి గలవాడిగా జేయ
మధురమైన పాలు మానకండి !

జాతీయ తల్లి పాల వారోత్సవం సందర్భంగా శుభాకాంక్షలతో...

**కోట పెంటయ్య**
**విశ్రాంత ఉపాధ్యాయుడు, కారేపల్లి**
**సెల్: 9014977041**

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నత్తనడక

## లబ్ధిదారుల ఆందోళన

**టి మీడియా, సెప్టెంబర్ 7, తూర్పుగోదావరి :**

ప్రజలకు మేలైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పదేపదే చెబుతున్న కూటమి ప్రభుత్వం, పథకాలు, రాయితీలు, ఇతర లబ్ధిలను అర్హులకే చేరేలా చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే సాంకేతికతను అనుసంధానం చేస్తూ స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. కార్డుదారులు సులభంగా లబ్ధి పొందేలా ఈ కార్డులు రూపొందించారు. వీటి పంపిణీ బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి అప్పగిస్తూ, ప్రజల ఇళ్లకే వెళ్లి అందించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.అయితే ఆచరణలో ఈ ప్రక్రియ సజావుగా సాగడంలేదు. పంపిణీ ప్రక్రియ మొదలై 11 రోజులు గడిచినా, కార్డులు చాలా మందికి చేరడం లేదు. కొన్నిచోట్ల రేషన్ దుకాణాల ద్వారా అందజేస్తుండగా, మరికొన్ని చోట్ల ఎక్కడ ఉన్నాయో సమాచారం అందడం లేదు. దీంతో కార్డుదారులు ఆందోళన చెందుతున్నారు. ఇంటికే ఇవ్వాల్సిన చోట, వారినే సచివాలయాలకు లేదా డీలర్ల దగ్గరకు రమ్మని చెప్పడం ప్రజలను మరింత అసహనానికి గురిచేస్తోంది.

**బొమ్మూరులో ఉదాహరణ**

తూర్పుగోదావరి జిల్లాలోని బొమ్మూరుకు చెందిన ఓ వ్యక్తి గత అయిదేళ్లుగా ఇక్కడే రేషన్ తీసుకుంటున్నారు. వారి వివరాలు సచివాలయం పరిధిలోనే లింక్ అయినప్పటికీ, స్మార్ట్ రేషన్ కార్డు మాత్రం రాలేదు. విచారణ జరిపితే కార్డుపై పాత చిరునామా ఉందని, అక్కడికే పంపిస్తున్నారని చెప్పారు. అయితే అక్కడ సంప్రదించినా, అక్కడ కూడా కార్డు రాలేదని తెలిపారు. ఈ పరిస్థితి సాంకేతిక లోపాలు, శాఖల సమన్వయం లేకపోవడం ఎంతటి సమస్యలకు



దారితీస్తుందో స్పష్టంగా తెలియజేస్తోంది.

**జేసీ సమీక్ష.. వేగవంతం చేయాలని ఆదేశం**

ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన జేసీ మేఘస్వరూప్ ఈ అంశంపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్డుల పంపిణీ వేగవంతం చేయాలని ఎంపీడీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. సిబ్బంది విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే, అన్ని పథకాల అమలు వివరాలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

**శాఖల మధ్య సమన్వయ లోపం**

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ప్రధాన సమస్య రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే అని కార్డుదారులు ఆరోపిస్తున్నారు. మొదటి రోజున ఘనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం ఆ తరువాత వాయిదా పడింది. స్పష్టమైన ఆదేశాలు సచివాలయ సిబ్బందికి చేరకపోవడంతో వారు కార్డులను రేషన్ డీలర్లకు అందజేశారు. అక్కడ కార్డుదారులు వెళ్లినా సరైన సమాధానం లభించడం లేదు. చిరునామా వివరాలు, జియోట్యాగింగ్ వంటి అంశాల్లో తేడాలు రావడంతో కార్డు ఎక్కడ ఉందో తెలియని స్థితి ఏర్పడింది.

**గణాంకాలు చెబుతున్న వాస్తవం**

తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 5,73,237 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యాయి. అందులో 2,35,852 మందికే ఇప్పటివరకు అందించగా, ఇంకా 3,37,385 మందికి కార్డులు ఇవ్వాల్సి ఉంది. ఈ భారీ సంఖ్యలో లబ్ధిదారులు కార్డుల కోసం ఎదురుచూస్తుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవుతున్నాయి.

**తక్షణ చర్యలే మార్గం**

సాంకేతికతను ఉపయోగించి పారదర్శకంగా లబ్ధి చేర్చే ప్రయత్నం మంచిదే అయినప్పటికీ, ఆచరణలో లోపాలు సరిచేయకపోతే ప్రజలకు ఇబ్బందులు తప్పవు. శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసి, సచివాలయ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తే మాత్రమే ఈ కార్యక్రమం సజావుగా సాగుతుంది. లేనిపక్షంలో స్మార్ట్ రేషన్ కార్డుల కలకలం మరింత పెరిగే అవకాశం ఉంది.

## అమెరికాపై 75% సుంకాలు వేయండి

**మోదీకి కేజ్రీవాల్ సవాల్**

**ప్రతిస్పందన చర్యలు కోరిన ఆప్ కన్వీనర్**

**టి మీడియా, సెప్టెంబర్ 7, ఢిల్లీ బ్యూరో :**

అమెరికా దిగుమతులపై ధైర్యంగా 75 శాతం సుంకం విధించాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోదీని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలకు ప్రతిస్పందననగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిసెంబర్ 31వ తేదీ వరకు అమెరికా నుంచి పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని మినహాయించాలన్న కేంద్రం నిర్ణయం భారత పత్తి రైతులను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. ఇది అమెరికా రైతులను ధనవంతులుగా, గుజరాత్ సాగుదారులను పేదలుగా మారుస్తుందని ఆయన అన్నారు.ప్రధాని ధైర్యం చూపించాలని మేం కోరుతున్నాం. దేశం మొత్తం మీ వెనుక ఉంది. భారతదేశం నుంచి వచ్చే ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకం విధించింది. మీరు అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి. దేశం దానిని భరించడానికి సిద్ధంగా ఉంది. దానిని విధించండి. అప్పుడు ట్రంప్ తలొగ్గుతుందో లేదో చూడండి" అని కేజ్రీవాల్ అన్నారు.


### ప్రధాని ఎందుకు వంగి బలహీనంగా మారారు?

డిసెంబర్ 31 వరకు పత్తిపై దిగుమతి సుంకం మినహాయింపును పొడిగించాలనే నిర్ణయం ఎగుమతి మార్కెట్లలో భారత్ స్థానాన్ని బలోపేతం చేస్తుందని కేజ్రీవాల్ తెలిపారు. ట్రంప్ భారత్?పై 50 శాతం సుంకం విధించినప్పుడు, మోదీ దానికి ప్రతిగా పెంచలేదని తెలిపారు. కానీ దానిని (అమెరికా నుంచి పత్తి దిగుమతులపై) 11 శాతం తగ్గించారని, ప్రధాని ఎందుకు వంగి బలహీనంగా మారారని ప్రశ్నించారు.ట్రంప్ తలవంచాల్సి వచ్చేది. ట్రంప్ ఒక పిరికివాడు. తనను ధిక్కరిస్తే అన్ని దేశాల ముందు ఆయన తలవంచుతారు. నాలుగు అమెరికన్ కంపెనీలను మూసివేయండి, వారు ఇబ్బందుల్లో పడతారు" అని ఆయన పేర్కొన్నారు. "ఇప్పుడు మన దేశంలోని రైతులు తమ పత్తిని అమ్మడానికి మార్గం లేదు. మన దేశంలోని రైతు రుణం తీసుకొని విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేశాడు, (వ్యవసాయ) కార్మికులకు డబ్బు చెల్లించారు. ఇప్పుడు ఆయన రుణాన్ని ఎలా తిరిగి చెల్లిస్తాడు? బలవన్మరణకు పాల్పడడం తప్ప వేరే మార్గం ఉండదు" అని ఆప్ కన్వీనర్ పేర్కొన్నారు. అమెరికా ముందు భారత్ నిస్సహాయతను కూడా ఆయన ప్రశ్నించారు. ట్రంప్ సుంకాలు విధించిన ఇతర దేశాలు తీవ్రంగా స్పందించాయని కేజ్రీవాల్ తెలిపారు. కానీ భారత్ ఎటువంటి చర్య తీసుకోలేదని పేర్కొన్నారు.

# ఉప రాష్ట్రపతి జీతమెంత?

- ఎలాంటి సౌకర్యాలు
- సెప్టెంబర్ 9న ఎన్నిక

**టి మీడియా, సెప్టెంబర్ 7,ఢిల్లీబ్యూరో :**



దేశంలో మరికొద్ది రోజుల్లో ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. జగ్?దీప్ ధన్?ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఎన్నిక అనివార్యమైంది. ఎన్డీఏ కూటమి తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ బరిలో దిగగా, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రంగంలో దిగారు. సెప్టెంబర్ 9న జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుండగా, బలాబలాల ప్రకారం సీపీ రాధాకృష్ణన్ ఎన్నికవ్వడం ఖాయం.అయితే ఆయనను ఏకగ్రీవంగా ఎన్నికోవడానికి ఎన్డీఏ ప్రయత్నించినా కుదరలేదు. దీంతో ఎన్నిక జరగనుంది. కొత్త పార్లమెంటు భవనంలో ఇదే తొలి ఎన్నిక కానుంది. 2022 వరకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలన్నీ పాత పార్లమెంటు భవనంలోనే జరిగాయి. కాగా, కొత్త ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యేవారు ఎంత జీతం తీసుకోనున్నారు.

**ఎలాంటి సౌకర్యాలు పొందనున్నారు?**

దేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవి అయిన భారత ఉపరాష్ట్రపతి, బహుశా సాధారణ జీతం పొందని ఏకైక పదవి కావచ్చు. ఎందుకంటే భారత ఉపరాష్ట్రపతి పదవికి ప్రత్యక్ష జీతం నిర్ణయించలేదు. రాజ్యసభ ఛైర్మన్‌గా ఉపరాష్ట్రపతి ఈ జీతం పొందుతారు. 2018లో సవరణకు ముందు ఉపరాష్ట్రపతి పదవికి జీతం నెలకు రూ.1.25 లక్షలు కాగా, తరువాత దానిని రూ.4 లక్షలకు పెంచారు. 2018 బడ్జెట్?లో నిర్ణయించిన విధంగా, భారత ఉపరాష్ట్రపతి జీతం సంవత్సరానికి రూ.48 లక్షలు.ఉపరాష్ట్రపతికి నిర్దిష్ట జీతం కోసం ఎటువంటి నిబంధన లేదు. బదులుగా, వారు రాజ్యసభ ఛైర్మన్‌గా అనుగుణంగా వేతనం, ప్రయోజనాలను పొందుతారు" అని అధికారులు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఉచిత వసతి, వైద్య సంరక్షణ, రైలు, విమాన ప్రయాణం, ల్యాండ్‌లైన్ కనెక్షన్, మొబైల్ ఫోన్ సేవ, వ్యక్తిగత భద్రత, సిబ్బంది వంటి అనేక ప్రయోజనాలు పొందుతారు. వ్యక్తిగత సహాయకులతోపాటు వ్యక్తిగత వైద్యుడు కూడా ఉంటారు.మాజీ ఉపరాష్ట్రపతి నెలకు దాదాపు రూ.2 లక్షల పెన్షన్, టైప్-8 బంగ్లా, ఒక వ్యక్తిగత కార్యదర్శి, ఒక అదనపు వ్యక్తిగత కార్యదర్శి, ఒక వ్యక్తిగత సహాయకుడు, ఒక వైద్యుడు, ఒక నర్సింగ్ అధికారి,నలుగురు వ్యక్తిగత సహాయకులకు అర్హులు. మాజీ ఉపరాష్ట్రపతి మరణించిన సందర్భంలో ఆయన లేదా ఆమె జీవిత భాగస్వామి జీవితాంతం చిన్న టైప్-7 ఇంటికి అర్హులు.నిబంధనల ప్రకారం, ఉపరాష్ట్రపతిగా 2 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పనిచేసిన వారికి, రిటైర్మెంట్? అయినా లేదా రాజీనామా చేసినా కూడా పెన్షన్ పొందడానికి అర్హత ఉంటుంది. ఉపరాష్ట్రపతి జీతం సంవత్సరానికి రూ.48 లక్షలు కాగా, దీని ఆధారంగానే మాజీ ఉపరాష్ట్రపతి ధన్?ఖడ్?కు నెలవారీ పెన్షన్ లభిస్తుంది. మాజీ ఉపరాష్ట్రపతికి ఇచ్చిన బంగ్లా విద్యుత్, నీటి బిల్లులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ విధంగా అనేక రకాల బెనిఫిట్స్ మాజీ ఉపరాష్ట్రపతులకు ఉంటాయి.


**మధ్యలోనే రిటైర్మెంట్**

ఆరోగ్య కారణాలు వల్ల ధన్?ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు జులై 21న ప్రకటించారు. అదే రోజు ఆయన పదవి నుంచి తప్పుకున్నారు. అప్పటి నుంచి ధన్?ఖడ్ ప్రజా జీవితానికి దూరంగా ఉంటున్నారు. ఆయన ఇప్పటివరకు పార్లమెంట్ హౌస్ దగ్గర్లోని ఉపరాష్ట్రపతి భవనంలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన తన సమయాన్ని కుటుంబ సభ్యులతో గడుపుతున్నారు. ఆయన టేబుల్ టెన్నిస్ ఆడుతున్నారని, యోగా సాధన చేస్తున్నారని ధన్‌ఖడ్ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

# డ్రగ్స్ ల్యాబొరేటరీ కార్మికుడిగా పోలీసు

- పక్కాగా ఆధారాలు వివరాలు సేకరణ
- నెల రోజుల పాటు ప్లాన్

**టి మీడియా, సెప్టెంబర్ 7, హైదరాబాద్:**



చర్లపల్లి డ్రగ్స్ కేసులో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. వాగ్దేవీ ల్యాబొరేటరీస్?పై ఆకస్మిక దాడులు నిర్వహించగా డ్రగ్స్ తయారీ యూనిట్? గుట్టు బయటపడిన విషయం తెలిసిందే. ఈ సంస్థ యజమాని గతంలోనూ పోలీసులకు పట్టుబడినట్లు దర్యాప్తులో తేలింది. అయితే తన పలుకుబడిని ఉపయోగించుకుని డ్రగ్స్? కేసులో అరెస్టు కాకుండా చూసుకున్నాడు. కాగా ముంబయిలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న బంగ్లాదేశీ మహిళను అరెస్టు చేశారు. ఆపై ఆమెను దర్యాప్తు చేస్తుండగా హైదరాబాద్?లోని ల్యాబొరేటరీలో డ్రగ్స్ తయారీ యూనిట్? ఉందనే విషయం బయటపడింది.

**ల్యాబొరేటరీలో ఉద్యోగిగా**

ఈ నేపథ్యంలో ముంబయి నార్కోటిక్? పోలీసులు వాగ్దేవీ ల్యాబొరేటరీస్?పై ఓ కన్నేశారు. ముంబయి పోలీసుల్లో ఒకరు కార్మికుడిగా ఈ ల్యాబొరేటరీలో ఉద్యోగిగా చేరారు. అయితే పోలీసుల పథకంలో భాగంగా నెల రోజులపాటు ల్యాబొరేటరీలో పని చేసి పక్కాగా ఆధారాలు సేకరించారు. అనంతరం శనివారం పోలీసులు దాడి చేసి రూ.కోట్లు విలువ చేసే డ్రగ్స్, ఎండీ డ్రగ్స్? తయారీకి వినియోగించే 35,500 లీటర్ల ముడి సరుకును స్వాధీనం చేసుకున్నారు. 5.79 కిలోల మెఫిడ్రోన్?, 950 కిలోల పొడి పదార్థం, మిథైలెనెడియాక్సీ మెథాంఫెటమైన్?ను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఈ కేసులో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**ఇదీ నేపథ్యం**

మహారాష్ట్రలోని మిరా భయాందార్, వసాయ్? విరార్ కమిషనరేట్? పోలీసులు ఆగస్టు 8న ఓ మహిళ నుంచి 105 గ్రాముల మెఫిడ్రిన్?ను స్వాధీనం చేసుకున్నారు. కాగా నిందితురాలు బంగ్లాదేశ్?కు చెందిన ఫాతిమా మురాద్? షేక్? అలియాస్? మొల్లా (23)గా గుర్తించారు. పోలీసులు ఆమెను విచారించి విషయాలను రాబట్టారు. నిందితురాలిచ్చిన సమాచారంతో మరో 10 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.23.97 లక్షల విలువైన 178 గ్రాముల మెఫిడ్రిన్?, ఫోన్లు, కార్లు స్వాధీనం చేసుకున్నారు.


**ఆకస్మిక దాడి చేయగా**

హైదరాబాద్? చర్లపల్లిలోని ఓ పరిశ్రమ నుంచి డ్రగ్స్? వస్తున్నట్లు నిందితులు విచారణలో వెల్లడించారు. ఈ క్రమంలోనే మిరా భయాందార్?, వసాయ్ విరార్? నేర పరిశోధన విభాగం-4 ఇన్?స్పెక్టర్? ప్రమోద్? బృందం రెండు రోజుల క్రితం హైదరాబాద్? నగరానికి వచ్చింది. చర్లపల్లి ఫేజ్?-5 లోని నవోదయ కాలనీలో వాగ్దేవి ల్యాబొరేటరీస్?పై ఆకస్మిక దాడి చేయగా డ్రగ్స్ తయారీ యూనిట్? బయటపడింది. దీని యజమాని వోలేటి శ్రీనివాస్? విజయ్, ఇతని సహాయకుడు తానాజీ పందరీనాథ్? పట్వారీలను పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో ట్రాన్సిట్? వారెంట్ తీసుకుని ముంబయికి తీసుకు వెళ్లారు.నాలుగేళ్ల క్రితం లీజుకు తీసుకుని : రాంనగర్? గుండు ప్రాంతానికి చెందిన వోలేటి శ్రీనివాస్? విజయ్ ఓ ప్రముఖ ఫార్మా కంపెనీలో పనిచేశాడు. చర్లపల్లి నవోదయకాలనీలో జలంధర్? రెడ్డికి చెందిన భవనాన్ని నాలుగేళ్ల క్రితం లీజుకు తీసుకున్నాడు. వాగ్దేవి ల్యాబొరేటరీస్ పేరుతో కంపెనీ ఏర్పాటు చేసి ఫార్మా ఉత్పత్తులు పెట్టాడు. మహారాష్ట్రతో పాటు దేశ వ్యాప్తంగా ఈ డ్రగ్స్?ను సరఫరా చేస్తున్నట్లు మిరా భయాందార్?, వసాయ్ విరార్? పోలీసు కమిషనర్? నిఖేష్? కౌశిక్? మీడియాకు..

## ఓట్ల చోరీ నిందితులను కాపాడుతున్న ఇసి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

**టి మీడియా, సెప్టెంబర్ 7,న్యూఢిల్లీ :**



ఓట్ల చోరీ కుట్రకి పాల్పడిన నిందితులను భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) కాపాడుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. కీలక సమాచారాన్ని బయటపెట్టకుండా ఇసి కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ముందు, నకిలీ ఫారమ్ 7 ద్వారా ఓటర్లను తొలగించే ప్రయత్నం చేసిన నివేదికను ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ నివేదిక నిందితులను పట్టుకునేందుకు కీలకమైన ఆధారమని.. కానీ ఇసి ఇప్పటికీ వెల్లడించలేదని అన్నారు. ఓట్లు చోరీ చేసేందుకు ఇసి బిజెపికి బ్యాక్ ఆఫీస్‌లా మారిందా అని ప్రశ్నించారు.2023 మేలో కర్ణాటక ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ ఆలంద్ నియోజకవర్గంలో భారీగా ఓటర్ల తొలగింపును బహిర్గతం చేసింది. ఫారమ్ 7 దరఖాస్తులను నకిలీవిగా మార్చడంతో వేలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయారు" అని పేర్కొన్నారు. 2023 ఫిబ్రవరిలో ఒక కేసు నమోదైందని, దర్యాప్తులో 5,994 నకిలీ దరఖాస్తులు లభించాయని, ఇది ఓటర్లను మోసం చేయడానికి భారీ కుట్ర జరిగిందనడానికి స్పష్టమైన రుజువని అన్నారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సిఐడి దర్యాప్తుకు కూడా ఆదేశించిందని గుర్తు చేశారు.ఈ ఫోర్జరీని వెల్లడించేందుకు అవసరమైన పత్రాల్లో కొంత భాగాన్ని ఇసి గతంలో పంచుకుందని, కానీ ఇప్పుడు ఇసి కీలక సమాచారాన్ని బహిర్గతం చేయకుండా ఓట్ల చోరీ వెనుక ఉన్న వారిని సమర్థవంతంగా రక్షిస్తోందన్నారు. ఓట్ల చోరీకి పాల్పడిన వారిని రక్షించడమే లక్ష్యంగా ఇసి పదేళ్లుగా పనిచేస్తోందన్నారు. అందుకు అవసరమైతే చట్టాలను కూడా మార్చేందుకు వెనకాడట్లేదన్నారు. కర్ణాటకలో మాదిరిగా బీహార్‌లోనూ ఓట్లను చోరీ చేసేందుకు ఇసి, బిజెపి కుట్ర పన్నుతున్నాయని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడాలని, తద్వారా భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.



## అంతర్గత కలహాలపై బీజేపీ ఫోకస్

- సీట్ల పంపకాల చర్చలు
- అమిత్‌షాతో రాష్ట్ర నాయకులు సుదీర్ఘ చర్చ

**టి మీడియా, సెప్టెంబర్ 7, ఢిల్లీ బ్యూరో :**

అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ బిహార్‌లో బీజేపీ అంతర్గత కలహాలను చక్కదిద్దడంపై దృష్టి సారించింది. ఆ తర్వాతే మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాట్లు చేసుకోవాలని యోచిస్తోంది. దీర్ఘకాలంగా జేడీయూ నేత నీతీశ్ కుమార్? ముఖ్యమంత్రిగా ఉండటంతో రాష్ట్రంలో సహజంగా నెలకొన్న వ్యతిరేకత కూడా కమలం పార్టీకి ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలోనే గత వారం దిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో రాష్ట్ర నాయకులు ఈ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అంతర్గత కుమ్మలాటలు ముగించడానికి ఆయన సూచనలు చేశారు.పార్టీ సీనియర్ నాయకత్వంలో అభిప్రాయభేదాలు ఉన్నాయి. గతంలో ఉన్నా ఎన్నికల ముందు అవి సర్దుకుపోయేవి. మాజీ డిప్యూటీ సీఎం సుశీల్ కుమార్ మోదీ బతికి ఉన్నప్పుడు ఎన్నికల వేళ ఆయన మాటను అందరూ ఆమోదించేవారు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలోని పార్టీ నాయకత్వం వారి వ్యక్తిగత అజెండాతో నడుస్తోంది." అని ఓ సీనియర్ నాయకుడు అమిత్‌షాకు ఫిర్యాదు చేశారు.మరోవైపు నేతల ఫిర్యాదులు విన్న అగ్రనేత అమిత్ షా, పార్టీ, కూటమిలో ఐక్యత ఉండాలని సూచించారు. కార్యకర్తలు, మద్దతుదారులు అంతా కలిసి ఉన్నట్లు ఓటర్లకు చూపించాలని హితవు పలికారు. ఎన్నికల వేళ రాష్ట్రంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం బ్లూ ప్రింట్‌ను అమిత్ షా నేతలకు ఇచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా బూత్ స్థాయిలో ఎన్డీయేను బలోపేతం చేయాలని సలహా ఇచ్చారు. ప్రతి పంచాయతీ నాయకుడు కనీసం 50 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించాలని, భవిష్యత్తులో ఏమి చేస్తారో వెల్లడించాలని తెలిపారు.గత బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 80 స్థానాలను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా ఆవతరించింది. ఈ సారి తమ సీట్లలో కొన్నింటిని మిత్రపక్షాలతో ఇచ్చిపుచ్చుకోవాలని అనుకుంటుంది. ఇక ప్రజా వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వకూడదని యోచిస్తోంది. దీంతో పాటు ఆరు రాష్ట్రాలకు చెందిన పార్టీ ఇన్‌ఛార్జ్‌లు బిహార్‌లోనే ఉంటూ వ్యూహాలను అమలు చేయనున్నారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, గుజరాత్, మహారాష్ట్ర, మణిపుర్ నుంచి వీరు రానున్నారు. అలానే ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళా నేతలు కూడా 10వ తేదీన బిహార్ చేరుకొని రాష్ట్రంలో ప్రజలను కలుస్తారని ఆ రాష్ట్ర బీజేపీ ప్రతినిధి ప్రేమ్ రంజన్ వెల్లడించారు.ప్రస్తుతం ఎన్డీఏలో బీజేపీతో పాటు ముఖ్యమంత్రి నీతీశ్? కుమార్ పార్టీ జేడీయూ, కేంద్ర మంత్రి చిరాగ్ పాశవాన్?కు చెందిన లోక్? జనశక్తి పార్టీ (రామ్? విలాస్?), హిందూస్థానీ అవామ్? మోర్చా సెక్యూలర్? పార్టీలు ఉన్నాయి.